క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వరరావు అన్నారు. ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నల్లగొండలోని విద్యుత్ కార్యాలయం ఎదుట కార్మికుల వంటా వార్పు నిరసనలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ నరేందర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కన్వీనర్ పెరిక శేఖర్, రాష్ట్ర కో కన్వీనర్ సలీం పాషా, జాయింట్ సెక్రెటరీ మురళి, జిల్లా కో చైర్మన్ శ్రీపతి రమేష్, కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సిబ్బంది సేవలు ప్రశంసనీయం : డీఎస్పీ

నల్లగొండ: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందేలా కృషిచేసిన సైబర్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న 35 మంది బాధితులకు శనివారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫోన్లు అందజేసి మాట్లాడారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ సిబ్బంది ఫోన్లను ట్రేస్ చేసి ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి బాధితులకు అందజేశారన్నారు. ఇందుకు శ్రమించిన సైబర్ వారియర్ సత్యనారాయణను డీఎస్పీ అభినందించారు.

బుక్స్, బ్యాగులు అందజేత

నార్కట్‌పల్లి: రేగట్టె దినేష్‌రెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా శనివారం నార్కట్‌పల్లిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రేగట్టె దినేష్ ఫౌండేషన్ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మాల్గ బాలకృష్ణ, కోటి, గబ్బర్, ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

చిట్యాల: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చేకూరి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం చిట్యాల ఎంపీడీఓ జయలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మర్రి రమేష్, జోగు లింగస్వామి, నూనె శివ, వీరమల్ల ఉషారాణి, వడ్డగాని రాధ, రాచమల్ల స్వప్న, చాంద్‌పాషా, మంజుల, అనిత, వరలక్ష్మి, శోభారాణి పాల్గొన్నారు.

బీరువా, కుక్కర్ బహూకరణ

మునుగోడు: మండలంలోని కొరటికల్ అంగన్‌వాడీ కేంద్రం–3కి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మందుల బీరప్ప తన సొంత ఖర్చుతో బీరువా, కుక్కర్‌ను సమకూర్చగా శనివారం ఆ గ్రామ చిన్నారుల తల్లుల చేత కేంద్రం టీచర్‌కు అందజేశారు. బీరప్పను పలువురు అభినందించారు.

షూ పంపిణీ..

మునుగోడు మండలంలోని తుర్కగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నల్లగొండ డాన్‌బాస్కో పాఠశాల ప్రిన్సిపాల్ పాదర్ ప్రవీణ్ సాగర్ శనివారం ఉచితంగా షూ పంపిణీ చేశారు. వాటిని ఎంఈఓ మల్లేషం చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ధనభార్గవి, ఉపాధ్యాయులు నర్సింహ, వెంకన్న పాల్గొన్నారు.

గద్దర్ అవార్డు గ్రహీతకు సత్కారం

చిట్యాల: గద్దర్ అవార్డును దక్కించుకున్న రజాకార్ చిత్ర దర్శకుడు యాట సత్యనారాయణను చిట్యాలలోని ఆక్స్‌ఫోర్డ్ స్కూల్‌లో శనివారం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు యాట సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్ట్‌గానే జీవితాన్ని ప్రారంభించి చిత్రరంగంలో దర్శకుడుగా రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల భయ్యన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెండె వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనువాస్, మిర్యాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనురు మధు, జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న, మోహర్‌బాబు, కాలన శ్రీశైలం పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ బస్టాండ్ నుంచి గొల్లగూడ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పరిశీలించారు. ఆయనవెంట డీఈ అశోక్‌కుమార్, ఏసీపీ కృష్ణవేణి, టీపీఓ సుకన్య, టీపీబీఓ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారంలో వ్యత్యాసం!

- నల్లగొండ బైపాస్ నిర్మాణంలో ఒక్కో చోట ఒక్కో రకంగా చెల్లింపు
- పరిహారం పెంచాలని బాధితుల డిమాండ్
- డబ్బులు ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలని వినతి
- కాంట్రాక్టర్ క్యాంపు కార్యాలయం ఎదుట బాధితుల నిరసన



క్యాంపు కార్యాలయ మేనేజర్‌తో మాట్లాడుతున్న భూ నిర్వాసితుల పోరాట కమిటీ నాయకులు

నల్లగొండ: నల్లగొండలోని 565 జాతీయ రహదారి పానగల్ నుంచి సాగర్ రోడ్డు వరకు 14 కిలోమీటర్ల బైపాస్ రోడ్డులో భూమిని కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లింపులో వ్యత్యాసాలు చోటు చేసుకున్నాయి. ఒక్కో చోట ఒక్కో విధంగా నష్టపరిహారం చెల్లించడంతో ఒక్క సర్వే నెంబర్‌లోనే రెండు రకాలుగా పరిహారం చెల్లిస్తున్నారంటూ బాధితులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం బహిరంగ మార్కెట్‌లో విలువకు చాలా వ్యత్యాసం ఉందని.. దీనివల్ల పెద్ద ఎత్తున నష్టపోతున్నారని, పరిహారం పెంచాలంటూ నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.

ఒక్కో చోట ఒక్కో విధంగా పరిహారం..

565వ నంబర్ జాతీయ రహదారి నల్లగొండలోని పానగల్ వద్ద నుంచి ఆర్జాలబావి, మర్రిగూడ, చర్లపల్లి, హౌసింగ్‌బోర్డు కాలనీ, దేవరకొండ రోడ్డు మీదుగా.. నాగార్జునసాగర్ హైవేలో కలుస్తుంది. మొత్తం 14 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంలో దాదాపు 1250 మంది భూ నిర్వాసితులు ఉన్నారు. అధికారులు వారికి ఒక్కో చోట ఒక్కో విధంగా పరిహారం చెల్లిస్తున్నారు.

☛ దేవరకొండ రోడ్డులోని ఎస్‌ఎల్‌బీసీ పరిధిలో 101 సర్వే నెంబర్‌లో ఒకరికి గుంటల లెక్కన చెల్లించగా మరొకరికి గజాల లెక్కన నష్టపరిహారం చెల్లించారు. దీంతో పరిహారంలో పెద్ద ఎత్తున వ్యత్యాసం వచ్చింది. అయితే ఆ సర్వే నెంబర్‌లో ఓ రైతుకు 37 గుంటల భూమి ఉంటే నాలా కన్వర్షన్ చేయించాడు. అదే రైతుకు మరో సర్వే నంబర్‌లో 4 గుంటలు ఉండగా.. కలుపుకుని మొత్తం ఎకరం ఒకగుంటకు కేవలం రూ.2.70 లక్షలు మాత్రమే వచ్చాయి. అదే సర్వే నంబర్‌లో వేరే వారికి గజానికి రూ.2800 చెల్లించారు. ఇలా ఒకరి ఎకరాల్లో.. ఒకరికి గజాల్లో చెల్లించడంతో తమకు న్యాయం చేయాలని సదరు రైతు కలెక్టర్‌ను కలిసినా విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది.

☛ కొత్తపల్లిలోని సర్వే నంబర్ 2లో గజానికి రూ.927 మాత్రమే చెల్లించారు. అదే పానగల్ రోడ్డులో మాత్రం మార్కెట్ విలువ మేరకు చెల్లించారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఒకరికి 78 గుంటలకు రూ.కోటి చెల్లించారని మిగతా రైతులకు ఆ విధంగా చెల్లించడం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు.

నష్టపరిహారం పెంచాలని ఆందోళన

నల్లగొండ టౌన్: నష్ట పరిహారం ఇచ్చాకే రోడ్డు పనులు ప్రారంభించాలని 565 జాతీయ రహదారి భూ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షుడు సయ్యద్ హాశం, కోకన్వీనర్లు దోనాల నాగార్జునరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జాతీయ రహదారి 565 కాంట్రాక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వాసితులతో కలిసి ఆందోళన చేపట్టారు. క్యాంపు మేనేజర్ సత్యంతో చర్చించారు. 1,250 మంది నిర్వాసితులు ఉన్నట్లు గుర్తించారని వారికి న్యాయపరమైన నష్టపరిహారం అందే వరకు రోడ్డు పనులు నిలిపివేయాలని కోరారు. ఇటీవల హౌసింగ్ బోర్డులో ప్రభుత్వం ప్లాట్లను వేలం వేయగా గజానికి రూ.28,500 చొప్పున అమ్ముడుపోయాయని.. ప్రభుత్వం మాత్రం నిర్వాసితులకు కేవలం రూ.వేయి నుంచి రూ.2800 వరకే నష్టపరిహారం చెల్లిస్తుందని ఈ విషయంలో ఆలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ సలహాదారులు దండెంపల్లి సత్తయ్య, ఊట్కూరి వెంకట్‌రెడ్డి, కన్నయ్య, బొజ్జ మహేష్, లింగారెడ్డి, ఊట్కూరి నారాయణరెడ్డి, యాదగిరిరెడ్డి, జగన్, నర్సిరెడ్డి, కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

కృష్ణారెడ్డి కుటుంబానికి మంత్రి పరామర్శ

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో కోమటిరెడ్డి కృష్ణారెడ్డి దశదిన కర్మకు శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. కృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, పోరెడ్డి నర్సింహారెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



కృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు

నవంబర్ నాటికి వైద్యశాల పనులు పూర్తిచేయాలి



ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్ : వచ్చే నవంబర్ నాటికి నకిరేకల్ వంద పడకల వైద్యశాల భవన నిర్మాణ పనులు పూర్తిచేసి వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. నకిరేకల్‌లో నిర్మాణంలో ఉన్న వంద పడకల వైద్యశాల భవనాన్ని శనివారం ఆమె సందర్శించారు. నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏరియా ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్యసేవలలు, ఇతర పెండింగ్ పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఏరియా ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఆమె వెంట నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి, వైద్యులు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

కట్టంగూర్ : కట్టంగూర్ మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వర్క్‌ను ఈనెల 23 నాటికి 50శాతం పూర్తిచేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిపై శనివారం కట్టంగూర్ ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటివరకు గ్రౌండింగ్ కాని గ్రామాల్లో వెంటనే నిర్మాణం మొదలుపెట్టాలన్నారు. అనంతరం ఏపీఓతో వన మహోత్సవంపై సమీక్ష నిర్వహించారు. మండలానికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఏపీఓ కడెం రాంమోహన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహనకే మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌కు వస్తున్న ఎన్నికల సిబ్బంది

నకిరేకల్ : ఎన్నికల ప్రక్రియపై అవగాహన కోసం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించామని నకిరేకల్ ఎంఈఓ మేకల నాగయ్య అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులచే నిర్వహించిన మాక్ పోలింగ్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మేకల నాగయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, తిరుమలయ్య, రాములు, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, జానయ్య పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

కేతేపల్లి: కేతేపల్లిలోని డీపాల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం అధ్యక్ష, ఉపాధ్య పదవుల పోటీకి విద్యార్థులచే ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రంజిత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్వీయ అధ్యయనం కీలకం

రామగిరి(నల్లగొండ): విద్యార్థులకు, అధ్యాపకులకు స్వీయ అధ్యయనం తప్పనిసరి అని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ అన్నారు. శనివారం నల్లగొండలోని ఎన్జీ కళాశాలలోని బీఎస్సీ గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ సదస్సులో ఆయన మాట్లాడారు. లైబ్రరీని వినియోగించుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవి కుమార్, భౌతికశాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, గణితశాస్త్రం విభాగం అధిపతి వెంకట్‌రెడ్డి, తెలుగుశాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్, ఎన్‌సీసీ కేర్ టేకర్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎ.మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఉపేందర్

ఇంకుడు గుంతలు తవ్వించాలి

మునుగోడు : మురుగునీరు వీధుల్లో పారకుండా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తవ్వించాలని జెడ్పీ సీఈఓ బి.శ్రీనివాసరావు ఆదేశించారు. శనివారం ఆయన మునుగోడులోని పలు వీధుల్లో నూతనంగా తవ్విస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. అంతేకాకుండా లక్ష్యం మేరకు వన మహోత్సవంలో మొక్కలు నాటాలన్నారు. మురుగు కాల్వలు, వీధులను పరిశుభ్రం చేయించాలన్నారు. సమావేశంలో



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ శ్రీనివాసరావు

ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంపీఓ పర్వేజ్, ఏపీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బోనాల పండుగ



నల్లగొండ : బోనాల ప్రదర్శనలో పాల్గొన్న ఎస్ఆర్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు



కట్టంగూర్‌లో సాందీపని ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో..

నల్లగొండ, కట్టంగూర్: ఆషాడ మాసం సందర్భంగా లష్కర్ బోనాల పండుగను శనివారం నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లిలోని ఎస్ఆర్ విద్యాసంస్థలతోపాటు కట్టంగూర్‌లోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో బోనాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చారు. విద్యార్థుల పోతరాజు వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి దోనాల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రూప, ఏఓ సరితారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు కట్టంగూర్‌లో పాఠశాల హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకటప్రసాద్, అంతటి రేణుక, మంగ, ఆకాంక్ష, పావని, విజయలక్ష్మి, శ్రీలేఖ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం ఆయన శాలిగౌరారంలో వన మహోత్సవంలో భాగంగా శాలిగౌరారం–నకిరేకల్ మెయిన్ రోడ్డు వెంట మొక్కలను నాటారు. అనంతరం స్థానిక సీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్‌చైర్మన్లు నరిగె నర్సింహ్మా, చామల మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి,



శాలిగౌరారంలో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

డీటీ వరప్రసాద్, ఆర్ఐలు అజారుద్దీన్, రఫి, మండల వైద్యాధికారి సూర్యశిల్ప, డీసీసీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, గంట్ల వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి గూని వెంకటయ్య, మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'బనకచర్ల'ను అడ్డుకోవాలి

నల్లగొండ టూటౌన్: బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మించొద్దని రూపొందించిన కరపత్రాలను శనివారం నల్లగొండలో పంపిణీ చేసి మాట్లాడారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గాదె శివకుమార్, వాడేపల్లి నవీన్, విజయకుమార్, హర్షిత్, మహేష్, రవీందర్, సుదీర్,శంకర్, స్వప్న, స్వాతి, రాధిక, దివ్య, సంధ్య పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి



లింగయ్య (ఫైల్)

నార్కట్‌పల్లి: మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన గూడ లింగయ్య (102) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. లింగయ్య రేషన్ పథకం ప్రారంభమైన నాటినుంచి మరణించేంత వరకు డీలర్‌గా పనిచేశారు. కాగా లింగయ్య మృతి పట్ల రేషన్ డీలర్లు సంతాపం తెలిపారు.

హామీల అమలులో విఫలం

కేతేపల్లి: ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ వికసిత్ సంకల్ప్ ప్రజ్ఞాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం కేతేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మొక్కలు నాటి నీళ్లు పోశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పిట్టల వెంకట్, నాయకులు ఎ.అనిత, చినేని జానయ్య, సాయన్న, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, టి.నర్సింహాచారి, నూకల సంధ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

తిప్పర్తి : అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం నేత, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తిలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి పంటపొలాలను కాపాడాలన్నారు. చందనపల్లి నుంచి ఇండ్లూరు వరకు, మామిడాల నుంచి మాడ్గులపల్లి వరకు బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, సైదులు, భీమగాని గణేష్, మాలి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో ఘర్షణ

రామగిరి(నల్లగొండ): భూమి రిజిస్ట్రేషన్ విషయమై నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఘర్షణ చోటుచేసుకుంది. వివరాలు.. నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామానికి చెందిన చినలింగయ్య తన పేరున ఉన్న 4 ఎకరాల భూమిని వేరొకరికి విక్రయించాడు. శనివారం రిజిస్ట్రేషన్ ఉండడంతో నల్లగొండ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చాడు. అయితే అదే గ్రామానికి చెందిన లింగమ్మ తన బంధువులతో కలిసి కార్యాలయానికి వచ్చి తనకు గతంలో చినలింగయ్యతో వివాహమైందని రిజిస్ట్రేషన్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించింది. దీంతో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఘర్షణ జరగకుండా ఆపారు. అయితే లింగమ్మ నుంచి 30 సంవత్సరాల క్రితమే తాను విడిపోయి వేరే వివాహం చేసుకున్నానని చినలింగయ్య తెలిపాడు. తన భూమిపై లింగమ్మకు ఎలాంటి హక్కు లేదని చెప్పాడు.

వెలవెలబోయిన ఫుడ్ ఫెస్టివల్

నల్లగొండ టూటౌన్ : మెప్మా విభాగం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ శనివారం జనం లేక వెలవెలబోయింది. ఫుడ్ ఫెస్టివల్ అని చెప్పి దాంట్లో సరైన ఫుడ్ ఐటమ్స్ పెట్టడంలో మెప్మా సిబ్బంది విఫలమయ్యారు. కేవలం ప్యాకెట్లలో తెచ్చి పెట్టిన కార పొట్లాలు తప్పితే ఎలాంటి ఫుడ్ ఐటమ్స్ పెట్టలేదు. శారీస్, బ్యాగులు పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తువెత్తాయి. అక్కడ ఏర్పాటు చేసిన టెంట్లు, కుర్చీలకు కిరాయి వృథా అని మున్సిపల్ ఉద్యోగులే వ్యాఖ్యానించడం గమనార్హం.



కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్న వివిధ స్టాళ్ల నిర్వాహకులు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కేతేపల్లి: పత్తిపంటలో రైతులు సకాలంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్ల బారిన పడకుండా కాపాడుకోవాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం సూచించారు. కేతేపల్లిలో రైతులు సాగు చేసిన పత్తి పంటలను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు మున్న సోదయ్య, సందీప్, చంద్రయ్య, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

- ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

నల్లగొండ : రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం నల్లగొండలోని ఆర్డీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతనరేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గంలో 10,001 కొత్త రేషన్ కార్డులు, 204 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. శనివారం తిప్పర్తి తహసీల్దార్ కార్యాలయంలో కొత్త రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సుధీర్, తహసీల్దార్ పరశురాం, నాయకులు ముత్తినేని శ్యాంసుందర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మట్టయ్య, పల్లె ఎల్లయ్య, శ్రీరాములు, ప్రవీణ్, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న శంకర్‌నాయక్, మోహన్‌రెడ్డి తదితరులు

గోరింటాకు మహోత్సవం



నల్లగొండలో శనివారం గోరింటాకు వేడుకలో పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చా ప్రతినిధులు



నల్లగొండలో ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో..



నల్లగొండ కనకదుర్గా కాలనీలో శ్రీదేవి శారీస్ ఆధ్వర్యంలో..

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నకిరేకల్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వివిధ చోట్ల వేయిస్తున్న పెయింటింగ్ పనులను శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట కమిషనర్, సిబ్బంది ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మునుగోడు: ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల చుట్టూ ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ, భీమనపల్లి సైదులు కోరారు. శనివారం కిష్టాపురంలో ప్రజలకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సురేష్, శ్రీను, జలెంధర్ పాల్గొన్నారు.